క్లుప్తంగా

ఆర్థిక సాయం

బేతంచెర్ల: పట్టణంలోని సరస్వతీ శిశు మందిరం మాధ్యమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని మధులతకు రెడ్డి సంక్షేమ సంఘం తరపున రూ. 8వేలు సాయం చేశారు. రెడ్డి సంక్షేమ రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యులు సీహెచ్ రమేష్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గన రమణారెడ్డి, మధు మోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి నగదు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బుగ్గన విశ్వనాథ్ రెడ్డి రామేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగభూషణంరెడ్డి, వెంకట రరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

డోన్ టౌన్ : మండల పరిధిలోని దేవరబండ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని 25 నుంచి 30 వయసు వ్యక్తి మృతిచెందినట్లు రూరల్ ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో వీఆర్ఏ



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వీఆర్ఏ రామచంద్రుడు

డోన్ : మండలంలోని కామగానికుంట్లకు చెందిన వీఆర్ఏ రామచంద్రుడు టీడీపీ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు. ఇతను పని చేసేది కామగానికుంట్ల అయినా డోన్ పట్టణంలోని పలు వీధుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. గురువారం సాయంత్రం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేపట్టిన ఎన్నికల ప్రచారాన్ని మద్యం మత్తులో అడ్డుకున్నట్టు కూడా గ్రామస్తులు ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు.

టీడీపీ నాయకులపై కేసు నమోదు

డోన్ టౌన్ : ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన సంఘటనలో పలువురు టీడీపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. గురువారం గుత్తి రోడ్డులోని ఈద్గా మజీద్ వద్ద రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ప్రార్థనలు చేసి తిరిగి వస్తున్న ముస్లిల వద్దకు వెళ్లి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న వారిని పోలీసులు వారించారన్నారు. అయితే టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ టీఈ శేషఫణి గౌడ్ పోలీసులపై అసందర్భ వ్యాఖ్యలు చేస్తు విధులకు ఆటంకం కలిగించారన్నారు. దీంతో పోలీసుల ఫిర్యాదుపై 353 సెక్షన్ కింద పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

నివాళి

కోవెలకుంట్ల: స్థానిక ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్‌సీపీ గృహసారథి చైతన్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

బనగానపల్లె రూరల్ : పేదల ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగనన్న లక్ష్యమని, ఆ దిశగా సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని పాతపాడులో వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బలచ్చమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీవేణి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం నాయకుడు అంబటి రవి కుమార్‌రెడ్డి, గ్రామ నాయకులు గడ్డం వెంకటేశ్వరరెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామేశ్వరరెడ్డి, బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, తిరుపాల్, శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

పేదల జీవన ప్రమాణాలు మెరుగు

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలతో పాటు ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. పట్టణంలోని 30, 31వ వార్డుల్లో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, పాలుట్ల మీనాక్షీ, మేకల విమల ఆధ్వర్యంలో ఇంటింటా వైఎస్సార్‌సీపీ తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకరావడం ద్వారా సామాన్య ప్రజలకు ఉచిత వైద్యం, విద్య అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, యువజన విభాగం అధ్యక్షుడు ఆర్ఈ రాజవర్ధన్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, రైల్వే నాగేంద్ర, సుంకన్న, వెంకట్రాముడు, నాయకులు పాలుట్ల రఘురాం, మిట్టా రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జరిగిన మేలును వివరించండి

- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన తారకరామనగర్ టీడీపీ కార్యకర్తలు



మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపిలో చేరుతున్న 9వ వార్డుకు చెందిన టీడీపీ కుటుంబాలు

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక స్వగృహంలో శుక్రవారం పట్టణంలోని తారకరామనగర్‌కు చెందిన వంద టీడీపీ కుటుంబాలు శుక్రవారం ఆ పార్టీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మంత్రి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కౌన్సిలర్ గొల్ల వెంకట్రాముడు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుండ్లకొండ మల్లికార్జున, సెట్రింగ్ సుంకన్న, పండు ఆధ్వర్యంలో కాలనీకి చెందిన శ్రీనివాసులగౌడ్, వడ్డే నరసింహులు, ప్రతాప్‌సింగ్, మారెన్న, రాజశేఖర్, గిడ్డయ్య, సుధాకర్, రవి, మన్సూర్, సుభాన్, హరి, విష్ణు, వడ్డే శ్రీరాములు, తిరుమలేషు, రాజు, రమేష్, వీరశేఖర్ మధు, హరికృష్ణ, సుధీర్, శేషాద్రి, హరి, శరత్, వినోద్, నందు, దేవరాజు వేణుతో పాటు మరో 75 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కో ఆప్షన్ సభ్యులు రఫీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 30 కుటుంబాలు

డోన్ : పట్టణంలోని కొండపేట 9వ వార్డుకు చెందిన 30 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, నాయకులు క్రిష్టారెడ్డి , గౌస్ ఆధ్వర్యంలో గోకారి, హనుమంత రెడ్డి, గౌండ బాషా, షేక్షావలి, హుస్సేన్, బాబ్‌జాన్, రాజు, హసన్ వలి, లచ్చు, మాబాషా, అబ్దుల్, మాసుమ్, రమేష్, దస్తగిరి, రవి, హరి కృష్ణ, మౌలాలి, నరేంద్ర, షేక్షా, వలి, శ్రీకాంత్, సుదాకర్‌తో పాటు మరో 7 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టైలర్ల సంఘం నాయకులు : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని శుక్రవారం డోన్ టైలర్ల సంఘం నాయకులు కలిశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు లల్లీరావ్, మల్లికార్జున, రాఘవేంద్ర, శ్రీనివాసులు తదితర సభ్యులు ఉన్నారు. అదేవిధంగా బవసార క్షత్రియ సహకార సమాజ్ సభ్యులు మంత్రి బుగ్గనను కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం మంత్రి రుక్మిణీ పాండు రంగ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి

ప్యాపిలి: ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ఇలాగే కొనసాగించేందుకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని పోతుదొడ్డి, మాదినేనిదొడ్డి, హెచ్‌ఆర్ పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీ ఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆయన ప్రచారం సాగించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, ప్యాపిలి ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, గండికోట రామాంజనేయులు, భూశెట్టి చిన్న సుంకయ్య, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, రంగనాయకులు, ఓబులరంగారెడ్డి యాదవ్, శివ, బ్రహ్మానంద రెడ్డి, అశోక్, జనార్ధన్, చిన్నపుల్లారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బేతంచెర్ల: కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని, మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలీ, వాల్మీకి ఫెడరేషన్‌డైరెక్టర్ మురళీ కృష్ణ ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాలనీల అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

బుగ్గానిపల్లె తండాలో..

మండల పరిధిలోని బుగ్గానిపల్లె తండా గ్రామంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, సర్పంచ్ ఆది లక్ష్మిబాయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, నాయకులు గూని నాగరాజు, వెంకటేష్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. అలాగే రహిమానుపురంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, గ్రామ వైఎస్సార్‌సీపీలో నాయకులతో కలిసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, నాయకులు చందు రెడ్డి, ఎర్రగుంట రాజు, చంద్రుడు, కేశాలు నాయుడు, బ్రహ్మానాయుడు, కటారుకొండ మద్దిలేటి, హరి, అబ్దుల్ సుభాన్, డక్కి శేఖర్, సాయి కిరన్, ఆర్వేటి శేఖరయ్య, పవన్, ఎర్రమల పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని ఓబుల రెడ్డి

అవుకు: అన్నివర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని రామాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి, సర్పంచ్ సువార్తమ్మ, ఎంపీటీసీ పేరం వెంకట సుబ్బారెడ్డి, నాయకులు సుంకారి వెంకటేశ్వర రెడ్డి, రామసుబ్బారెడ్డి, కరస్పాండెంట్ గిరి తదితరులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓబులరెడ్డికి ఆయా కాలనీల ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా కాటసాని ఓబులరెడ్డి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస రెడ్డి, పాలెం నాగిరెడ్డి, రామచంద్రుడు, మధనగోపాల్ రెడ్డి, రెడ్డిగారి శంకర్ రెడ్డి, వడ్డె పుల్లయ్య, నాగేశ్వరరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, బందెల రాము పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



లావణ్య (969), మధు తేజా(968), సాజిదా(897)



మాబున్నీ(470), ఉమామేరి(396)

బనగానపల్లె రూరల్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజీక సత్యప్రపూర్ణ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో లావణ్య 969 అత్యధిక మార్కులుసాధించగా, మధుతేజా 968 మార్కులు సాధించినట్లు తెలిపారు.అలాగే ఎంపీసీ గ్రూపులో డి సాజిద 897 మార్కులు,విద్యార్థిని అంజలి 893 మార్కులు, హెచ్ఈసీ గ్రూపులో బి మీనాక్షి 848 మార్కులు, సీఈసీలో ఎం శ్రీదేవి 834 మార్కులు సాధించిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో మాబున్నీ 447 మార్కులు, బైపీసీలో కె ఉమామేరి 396 మార్కులు, హెచ్ఈసీలో సి మమత 421, సీఈసీలో ఎస్ సమీరా 414 మార్కులు సాధించాడన్నారు.

గురుకుల విద్యార్థినుల హవా



దివ్య(964) శిరీషబాయి(941) దీనాకుమారి (443) హర్షితాబాయి (422)

కోవెలకుంట్ల: ఇంటర్ ఫలితాల్లో పట్టణ శివారులోని గురుకుల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సర ఇంటర్‌కు సంబంధించి 63 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 61 మంది వివిధ శ్రేణుల్లో పాసై 96.8 శాతం, ప్రథమ సంవత్సరంలో 63 మందికి 54 మంది ఉత్తీర్ణతతో 85.71 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో దివ్య 964 మార్కులు, ఎంపీసీలో శిరీషబాయి 941 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో దీనా కుమారి 443, బైపీసీలో హర్షితా బాయి 422 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



జహిరాబీ (948) సానియా(928) దీపిక (955) షాకినాబేగం (938)

కోవెలకుంట్ల: పట్టణానికి చెందిన గోటూరు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ కేవీ సుబ్బారెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో జహీరాబేగం 948 మార్కులు, సానియా 928, బైపీసీలో దీపిక 955, షకినాబేగం 938, కైరున్‌బీ 922 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

కోవెలకుంట్ల: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 53 మంది, ప్రథమ సంవత్సర ఫలితాల్లో 81 మందికి 40 మంది విద్యార్థులు వివిధ శ్రేణుల్లో పాసయ్యారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో మధుకావేరి 423 మార్కులు సాధించింది. ఎంపీహెచ్‌డబ్ల్యు గ్రూపులో శ్రీకాంతమ్మ 475 మార్కులు, బైపీసీలో ఆఫ్రిన్ బేగం 388, సీఈసీలో మేఘన 404, హెచ్ఈసీలో నారాయణస్వామి 301, ఏఅండ్‌టీలో నాగ అజేయ్ 437 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీలో రఫి 852 మార్కులు, బైపీసీలో ఫాతిమా 815, సీఈసీలో నాగలక్ష్మి 893, హెచ్ఈసీలో రెహన 785, ఏఅండ్‌టీలో నాగశేషు 747, ఎంపీహెచ్‌డబ్ల్యులో మహాలక్ష్మి 927 మార్కులు కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.



మహాలక్ష్మి (927) నాగలక్ష్మి (893) రఫీ(852) ఫాతిమా (815) శ్రీకాంతమ్మ(475) మధుకావేరి(423) నాగ అజేయ్ (437)

ఇంటర్‌లో జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



షఫీయాబీ (బైపీసీ 949 మార్కులు) మౌనిక (బైపీసీ- 420)

కొలిమిగుండ్ల: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కొలిమిగుండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించి సెకండియర్‌లో 72.41 శాతం, ఫస్టియర్‌లో 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. సెకండియర్ బైపీసీ విద్యార్థిని షఫియాబి 949/1000 మార్కులు సాధించిందని చెప్పారు. సెకండియర్ సీఈసీలో శంషాదేవి 903 మార్కులు సాధించిందన్నారు. ఫస్టియర్ ఎంపీసీలో నారాయణ ఆచారి 439/470 మార్కులు, బైపీసీలో మౌనిక 420/440 మార్కులు సాధించారని చెప్పారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి

- వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించండి
- కూటమి ఓటమి తథ్యం... మోసాల చంద్రబాబును నమ్మొద్దు
- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: గడిచిన ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరలా పట్టం కట్టాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.53 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. అలాగే రూ. 1.70 లక్షల కోట్లు నాన్‌డీబీటీ ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా రూ. 1,645 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వెల్లడించారు. 2014 ఎన్నికల సమయంలో పొదుపు, రైతు రుణాలను మాఫీ చేస్తామని చంద్రబాబు నమ్మించారని, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని గుర్తుచేశారు. 2019 అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసి కార్పొరేట్‌కు దీటుగా విద్య, వైద్య రంగాలను తీర్చిదిద్దారన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినదానికంటే మిన్నగా సంక్షేమ ఫలాలను అందించి 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఆపకుండా అందించారన్నారు. వలంటర్ల సేవలను జీర్ణించుకోలేని చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి పింఛన్ల పంపిణీని అడ్డుకున్న దుర్మార్గుడన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కుట్రలు, కుతంత్రాలతో ప్రజల్లోకి వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు లాయర్‌బాబు, శోభారాణి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసనాయక్, దశరథరామిరెడ్డి, ఆల్వకొండ మద్దిలేటి, దేవరాజు, గజ్జెలరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, చాంద్‌బాష, అక్బర్ బాష, వినోద్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో టీడీపీ ఖాళీ

- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో 500 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన 500 కుటుంబాలు శుక్రవారం రాత్రి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు) గత నెల 28న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన విషయం తెలిసిందే. లాయర్‌బాబు అనుచర వర్గమంతా ఆయన బాటలో నడుస్తోంది. ఈ మేరకు ఆయన బంధువులతోపాటు మేదరివీధి, ఎల్ఎం కాంపౌండ్, స్వామినగర్, రంగరాజుపేట, సంతపేట, ఆటో డ్రైవర్ల సంఘం, వాలీబాల్ అసోసియేషన్, చాకలిపేట తదితర కాలనీలకు చెందిన మాజీ ఎంపీపీ పెద్దయ్య, వినోద్, అర్లప్ప, రమేష్, వాసగిరి పాండురంగయ్య, వెంకటేశ్వర్లు, సుశీల, మాణిక్యమ్మ, రామక్క, తదితర నాయకులు తమ అనుచర వర్గాలతో దాదాపు 500 కుటుంబాలు పార్టీలో చేరారు. ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఇప్పటికే కోవెలకుంట్ల పట్టణంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. లాయర్‌బాబు వర్గమంతా వైఎస్సార్‌సీపీలో చేరడంతో పట్టణంలో టీడీపీ దాదాపు ఖాళీ అయ్యింది. కార్యక్రమంలో ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మాజీ సర్పంచ్ వాసగిరి శోభారాణి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్‌సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, జోళదరాశి సర్పంచ్ ఈర్నపాటి నాగేంద్ర, సీనియర్‌నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మెరిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



ప్రియాంక (955), రమ్య (925), సువర్ణ (943), సనోవర్ బాను (933), మస్తాన్ బీ (425), రవి కిరణ్ (406), సుష్మిత (381), సుదర్శన్ (416), సుచిత్ర (938)



షేక్ బకార్ హుసేన్ (915)

ప్యాపిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రియాంక 955, రమ్య 925 మార్కులు సాధించారు. బైపీసీలో సువర్ణ 943 మార్కులు, సాయి చరణ్, అఖిల 834 మార్కులు, సీఈసీలో వైష్ణవి 926 మార్కులు, అరుణ 919 మార్కులు, హెచ్ఈసీలో సనోవర్ బాను 933 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో మస్తాన్‌బీ 425 మార్కులు, రవి కిరణ్ 406 మార్కులు, బైపీసీలో సుస్మిత 381 మార్కులు, పూజిత 327 మార్కులు, సీఈసీలో రాఖీప్రియ 387 మార్కులు, మానస 379 మార్కులు, ఆఫ్రిన్ 365 మార్కులు, హెచ్ఈసీలో మనీషారాణి 376 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది అభినందించారు.

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ మరియదాసు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో తెలుగు శ్రావణి 445 మార్కులు, చల్లా మధు మోహన్ నాయుడు 436 మార్కులు, బైపీసీలో గూటుపల్లి సుదర్శన్ 416, చెరువుపల్లి వైష్ణవి 401, సీఈసీ లో అంపల్లి సంధ్య 393, చల్లా మ ధువాణి 356 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్స రం ఎంపీసీలో దాసరి సహిత 876, నల్లగట్ల మనోజ్ 816, బైపీసీలో నల్లగట్ల లోకసుచిత్ర 938 మార్కులు, మంటి సుస్మిత 855, పెనికల పాటి అనూష 843, సీఈసీలో షేక్ బకార్ హుసేన్ 915, మంజుల కల్పన 626 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మరియదాసు వెల్లడించారు.

ముద్దవరం వలంటీర్లు రాజీనామా

బేతంచెర్ల: మండల పరిధిలోని ముద్దవరం గ్రామ పంచాయతీలోని వలంటీర్లు సుబ్బయ్య, శైలజ, రాముడు, రామ చంద్రుడు, శ్రీనివాసులు, వెంకటేష్, ధర్మ సురేష్ నాయుడు రాజీనామా పత్రాలను శుక్రవారం సూపరింటెండెంట్ దస్తగిరి బాబుకు అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రజలకు అంకిత భావంతో సేవలందించామన్నారు. రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయన్నారు. తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని భరించలేక రాజీనామా చేస్తున్నామన్నారు.

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్లు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మల్‌రెడ్డికి రాజీనామా పత్రాలను అందించారు. స్వచ్ఛందంగా సేవలనందిస్తున్న తమపై బురదజల్లిన టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా వలంటీర్లు హెచ్చరించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా



సౌమ్యలక్ష్మీ (ఎంపీసీ- 970)

డోన్ టౌన్ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఏపీ మోడల్ స్కూల విద్యార్థిని సౌమ్యలక్ష్మీ ఎంపీసీ విభాగంలో 970మార్కులు సాధించింది. ఏపీ అంబేడ్కర్ గురుకుల కళాశాల్లో 90శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో అరుణోదయ 934 సాధించగా బైపీసీలో మయూరి 941 మార్కులు సాధించారు. అలాగే కస్తూర్బాలో తలారీ రజిత ఎంపీసీ 902 మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎంపీసీ విభాగంలో సువర్ణ 882, బైపీసీలో లక్ష్మీదేవి 779, సీఈసీలో శివప్రసాద్ 775, హెచ్ఈసీలో సుధాకర్ 712, ఒకేషనల్ కోర్సుల్లో కాసీంభాషా 896 మార్కులు సాధించినటు ఆయా కళాశాలల ప్రిన్స్‌పాల్‌లు తెలిపారు.

శ్రీసుధ స్కూల్ విద్యార్థుల ప్రతిభ : పట్టణంలోని శ్రీసుధ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీలో సాయినితిన్ 989, వంశీక 988తేజశ్విని 988, గౌతంరెడ్డి 987, లక్ష్మీధాత్రి 985, సాయిభవిష్య 985, గంగాధర్ 984, మహ్మద్‌సుభానీ 984, ఇందు 983, ఈశ్వర్ ప్రసాద్ 982, రంగనాథ్‌రెడ్డి 980 సాధించారు. అదేవిధంగా బైపీసీ విభాగంలో భువనకృతి 981, ఫాతిమా 979, జయసూర్య 977, హర్షమజియా 976 మార్కులు సాధించారని ప్రిన్స్‌పాల్ యోగానందరెడ్డి తెలిపారు.